## 'మల్కాజిగిరి'ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం..

**బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి**



బీజేపీ నేత తుపాకుల జనార్దన్‌కు బీఆర్ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 23: మల్కాజిగిరి నియోజక వర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఆయన పార్టీ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని చౌరస్తాలను ఆధునికంగా అభివృద్ధి పరుస్తామని అన్నారు. వరదముంపురాకుండా వరదకాలువలను, బాక్స్ డ్రైన్‌లను నిర్మిస్తామని అన్నారు. వైట్ టాపింగ్ రోడ్లను వేస్తామన్నారు. బస్తీల్లో కమ్యూనిటీ హాళ్లు, షాదీఖానలను నిర్మిస్తామని అన్నారు. పేద ల ఆరోగ్యం కోసం మరిన్ని బస్తీ దవాఖానలు ప్రారంభిస్తామని అన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి.. పార్టీ మ్యానిఫెస్టోను అందచేయాలని అన్నారు. మల్కాజిగిరిలో గెలుపు తథ్యమని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్ లు అందజేస్తున్నామని అన్నారు. బీజేపీ, ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, జీకే హన్మంతరావు, అమీనుద్దీన్, భాగ్యానందరావు, సైయ్యద్ మోసిన్, మహేందర్ పాల్గొన్నారు.



మచ్చ బొల్లారంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి



అల్వాల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి



వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్



మల్కాజిగిరిలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్





ఆనంద్‌బాగ్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్.. చిత్రంలో అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి... భారీగా హాజరైన ప్రజలు, బీఆర్ఎస్ నేతలు

# బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్..

- మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు భారీ స్పందన..
- భారీ వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తరలివచ్చిన పార్టీ నేతలు, ప్రజలు
- మల్కాజిగిరిని అభివృద్ధి చేశాం..ఇంకా చేస్తాం..
- అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి..
- మౌలాలి, ఆనంద్‌బాగ్, అల్వాల్‌లో జరిగిన రోడ్‌షోలో మంత్రి

నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, నవంబర్ 23: మల్కాజిగిరి నియోజకవర్గంలోని మౌలాలి, ఆనంద్‌బాగ్, అల్వాల్ కూడళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. రోడ్డుషోకు మౌలాలి, మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్, వినాయకనగర్, నేరేడ్‌మెట్, గౌతంనగర్, అల్వాల్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చారు. మంత్రి కేటీఆర్ ప్రసంగంలో ఓ వైపు హైదరాబాద్ నగరం ఘనతను వివరిస్తూనే బీఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ.. మూడవసారి మళ్లీ గెలిపిస్తే నగరాన్ని ఇంకా బాగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్‌షోకు వర్షాన్నికూడాలెక్కచేయకుండా అభిమానంతో హాజరైన అశేష ప్రజానికాన్ని చూసిన కేటీఆర్ స్పందిస్తూ ఇంతమందిని చూస్తే ఆనందంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే సౌభాగ్యలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తామని , తెల్లరేషన్‌కార్డు దారులకు సన్నటి బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో చెరువుల సుందరీకరణ పనులు జరగాలన్నా, ఆర్‌యూబీ పనులు పూర్తి కావాలన్నా, భూసమస్యలు తీరాలన్నా , కోట్లాది అభివృద్ధి పనులు కొనసాగాలన్నా.. ఈనెల 30న పెద్ద ఎత్తున ప్రజలు ఓటింగ్‌లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, గౌతంనగర్,అల్వాల్ , నేరేడ్‌మెట్ కార్పొరేటర్లు మేకల సునీతా రాముయాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీన, మౌలాలి మాజీ కార్పొరేటర్ అమీనోద్దీన్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, మురుగేశ్, వెంకన్న, జగదీష్ గౌడ్, జీకే హన్మంతరావు, మేకల రాముయాదవ్, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





అల్వాల్‌లో జరిగిన రోడ్డు షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్.. హాజరైన ప్రజలు, పార్టీ నేతలు



మౌలాలిలో మంత్రి కేటీఆర్ రోడ్డు షోకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి